RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

NETIMANADESAM TELUGU DAILY

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 55 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి మంగళవారం 07-04-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి



- భూమిలో నీరు ఇంకితేనే సేద్యానికి సాధ్యం
- నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి
- నీటి భద్రతలో రైతులు భాగస్వామ్యం కావాలి
- గతంలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు చేపట్టాం
- మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత'లో సిఎం చంద్రబాబు
- మావిగన్ పేరుతో అమరావతిని అడ్డుకునే కుట్రలు అంటూ




**అనంతపురం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిం దని అన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే

తరువాయి 2లో..

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



- ఊరూవాడా జెండా ఎగరేసిన పార్టీ శ్రేణులు
- రాష్ట్ర కార్యాలయ వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు పివిఎస్ మాధవ్
- పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్ :** ఏపీ వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగురవేసి ... నాయకులు, కార్యకర్తలకు స్వీట్‌లు తిని పించారు మాధవ్. నేటి నుంచి గ్రామపంచాయతీల్లో బీజేపీ ఆధ్వర్యంలో 'మన ఊరు.. మన జెండా' పేరుతో కార్యక్రమం ప్రారంభంకానుంది. దేశంలో విచ్ఛి న్నకర రాజకీయాలకు వ్యతి రేకంగా బీజేపీ పోరాటం చేసిందని పీవీఎన్ మాధవ్ తెలిపారు. అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ అనేక రాష్టాల్లో( అధికారాన్ని చేపట్టిందన్నారు. పొత్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి నుంచి సంపూర్ణ మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు బీజేపీ బలపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అధికారం లోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్'

తరువాయి 2లో..

## పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



- అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు
- పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో 334 వినతులు అందజేసిన ప్రజలు



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 06 :** పీజీఆర్ఎస్ (ాబఎశ్రీఅఎ +తీఅవఱఎఅఎవ =వఎతీవంయిశ్రీ ాఎర్వఎ) వేదికగా ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ద చూపాలని, జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని, నాణ్యమైన రీతిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో ఆయన డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏడీసీ సత్యవేణిలతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుల పరిష్కారంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అధికారులు పిటిషనర్లతో నేరుగా మాట్లాడాలని, పదేపదే వచ్చే ఫిర్యాదుల విషయంలో సునిశిత పరిశీలన చేయాలన్నారు. గడువు దాటక ముందే సమస్యలను పరిష

తరువాయి 2లో..

### రాష్ట్రపతి వద్దకు

## అమరావతి చట్టబద్ధత బిల్లు



**దిల్లీ, ఏప్రిల్ 06 :** ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. సుమారు ఐదు గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. ఇవాళ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.


## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ

### డిప్యూటీ సీఎం పవన్




**అమరావతి, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్)** బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శభాకాంక్షలు తెలియ జేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకిత భావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోం దన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జిం చిందని వెల్లడిం చారు. బీజేపీ నాయ కత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్ధవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.


## తిరుమల శ్రీవారి హుండీకి రద్దయిన నోట్లు



**తిరుమల, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** తిరుమల శ్రీవారి హుండీలో గతంలో రద్దు చేసిన రూ.500, రూ.1000 నోట్లను భక్తులు ఇప్పటికీ కొద్ది మొత్తంలో సమర్పి స్తున్నారు. ప్రస్తుతం తితిదే వద్ద రూ.400 కోట్లకు పైగా రద్దయిన నోట్లు ఉన్నట్లు సమాచారం. గతంలో ఈ నోట్లను మార్పిడి చేసేందుకు తితిదే యత్నిం చినా కేంద్ర ప్రభుత్వం అంగీకరిం చలేదు. దీంతో పాటు బ్యాంకుల్లో మారని రూ.2 వేల నోట్లను భక్తులు కానుకగా సమర్పిస్తున్నారు. ప్రతినెల రూ.35 లక్షల వరకు రూ.2 వేల నోట్లు హుండీలో భక్తులు సమర్పిస్తున్నారు. ఈ రూ.2 వేల నోట్లను ప్రతి రెండు నెలలకు ఒకసారి చెన్నై లోని ఆర్బీఐ రీజినల్ కేంద్రంలో మార్పిడి చేసు కుంటున్నట్లు పరకామణి ఇన్‌ఛార్జి డిప్యూటీ ఈవో వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఏపీలో భిన్న వాతావరణం..

## ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు



వార్త.. 2 లో

మొదటిపేజీ తరువాయి...

# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించు కున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు.. అదే సంపద సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు. రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవు తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొప్పున మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు. మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడు తున్నారని వైకాపాపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. రాష్ట్రంపై పగబట్టారు.. ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని.. పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని.. అది అమరావతి అని సీఎం స్పష్టం చేశారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు రాజధాని అమరావతికి మద్దతు పలికాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఒక్క దిక్కు మాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి ముదిరి మావిగన్ అనే పేరు తెరపైకి తెచ్చారని వైసీపీ అధినేతపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాజధాని అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు.

బాబాయిని చంపి తన చేతిలో కత్తి పెట్టిన వాళు ఎలాంటి రాజకీయమైనా చేస్తారంటూ వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎండగట్టారు. రాజధాని అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. అవి చూసి సహించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పెట్టు బడులు, ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేక ??రెండు దశాబ్దాల తర్వాత యారాడలో ఐదు శాఖల సంయుక్త పరిశీలన... జెట్టి నిర్మాణానికి మళ్లీ ఊపిరి

?? మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

-- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఏప్రిల్ 06: యారాడ తీరప్రాంతంలో ప్రతిపాదిత ఫిషింగ్ జెట్టి, బ్రేక్‌వాటర్ల నిర్మాణంపై బహుళ శాఖల సంయుక్త పరిశీలన ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ స్థాయిలో ఐదు

# బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోం దన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసిందని సీఎం చంద్రబాబు పోస్టు చేశారు. 'భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూ, సమగ్ర అభివృద్ధి, దేశ సేవ కోసం నిరంతరం కృషి చేస్తోంది. పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ తన నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేగంతో పనిచేస్తోన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్.. ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో.. దేశ సేవలో బీజేపీ మరిన్ని విజయాలు సాధిం చాలని, 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

## ఏపీలో భిన్న వాతావరణం..

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** రానున్న రెండురోజుల్లో రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొననున్నాయి. కొన్ని జిల్లాల్లో తీవ్ర ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్ర – పశ్చిమమధ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా.. రాయలసీమ పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో సోమ, మంగళవారాల్లో..

మేఘావృతమైన వాతావరణంతో పిడుగులతో కూడిన వర్షాలు పడొచ్చని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది.

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం పోలవరం జిల్లా చింతూరు, ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో వడగాలుల ప్రభావం ఉండనుంది.

సుర్రుమంటున్న ఎండలు : రాష్ట్రంలో ఎండలు సుర్రుమంటున్నాయి. ఆదివారం పార్వతీ పురం మన్యం జిల్లా వీరఘట్టం, నెల్లూరు జిల్లా నెల్లూరుపాలెంలో అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.3, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 41.8, వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో 41.5, కృష్ణా జిల్లా పెదపారుపూడిలో 41.3, చిత్తూరు జిల్లా పలమనేరు, ప్రకాశం జిల్లా చెరువు కొమ్ముపాలెంలో 40.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**– అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు**

**– పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో**

క్రమంలో మొత్తం 334 వినతులు నమోదయ్యాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 59, జీవీఎంసీకు చెందినవి 83, పోలీస్ శాఖకు చెందినవి 23, ఇతర శాఖలకు చెందినవి 169 వినతులు ఉన్నాయి. పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ తో పాటు డీఆర్వో, ఏడీసీ ప్రజల నుంచి వినతులు స్వీకరించగా, రెవెన్యూ క్లినిక్ లో ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు.

# చినదేముడు లేని లోటు పూడ్చలేనిది : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

## – సంతాపం తెలియజేసిన టిడిపి నాయకులు





**కొత్తవలస, ఏప్రిల్ 06, నేటి మనదేశమ్ ప్రతినిధి:–** శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశము శంపార్టీలో పరిచయం అక్కర్లేని వ్యక్తులలో ఒకరైన తిక్క నచ్చిన దేవుడు ఇటీవల తీవ్ర అనారోగ్య కారణంతో మృతి చెందగా సోమవారం ఆయన కుటుంబాన్ని శృంగవరపుకోట శాసనసభ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కోళ్ల అప్పల బాలాజీ రాంప్రసాద్ పరామర్శించి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి సంతాపము తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ తిక్కన చిన్నదేముడు లేని లోటు తెలుగుదేశం పార్టీకి ఎన్నటికీ పోర్చలేనిదని పార్టీ ఆవిర్భావం నుండి తన చివరి శ్వాస వరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునిగా ఉంటూ నిరంతరం ప్రజల వెంటే ఉంటూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు మరియు చూపిన బాట ఎల్లప్పుడూ మనల్ని ముందుకు నడిపిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఆయన సభా వేదికల్లో ప్రతిపక్ష పార్టీలను ప్రశ్నించిన తీరు ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో...

దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ,ూాజూ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, ఎల్ కోట మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, ూవీజ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, కొత్తవలస గ్రామ పార్టీ అధ్యక్షులు కోరుపోలు అప్పారావు, యూనిట్ ఇంచార్జీ గొంప దుర్గా ఉమేష్, మాజీ ఎంపీటీసీ సలాధి భీమయ్య, నియోజకవర్గంలో గల ఐదు మండలాల తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి కుటుంబ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తలాష్ స్టేట్ లెవెల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ – విద్యార్థుల్లో సృజనాత్మకతకు వేదిక

## రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఉన్న చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్






**అనంతగిరి, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని కిడారి క్యాంపు కార్యాలయంలో కాకినాడ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న "తలాష్" స్టేట్ లెవెల్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఫెస్ట్ పోస్టర్‌ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లోని సృజనాత్మకత మరియు ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కామర్స్ మరియు మేనేజ్మెంట్ విద్యార్థులు ఈ ఫెస్టివల్‌లో పాల్గొననున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డా. ఎల్. మధు కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రతినిధి జర్సింగి అనిల్ కుమార్, మాజీ జడ్పీటీసీ సుబ్బారావు, మాజీ సర్పంచ్ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## రెండు దశాబ్దాల తర్వాత యారాడలో

# ఐదు శాఖల సంయుక్త పరిశీలన... జెట్టి నిర్మాణానికి మళ్లీ ఊపిరి

## – మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**విశాఖపట్నం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్ :** యారాడ తీరప్రాంతంలో ప్రతిపాదిత ఫిషింగ్ జెట్టి, బ్రేక్‌వాటర్ల నిర్మాణంపై బహుళ శాఖల సంయుక్త పరిశీలన ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ స్థాయిలో ఐదు శాఖలు సమన్వయంతో నిర్వహించిన ఈ పరిశీలన మత్స్యకారుల అభ్యున్నతికి కీలక మలుపుగా మారుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు తెలిపారు. యారాడ వద్ద గంగవరం, దిబ్బపాలెం ప్రాంతాల మత్స్యకారులకు ఫిషింగ్ జెట్టీ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేపట్టిన సందర్భంగా, స్థానిక మత్స్యకారుల అవసరాలు, బోట్ల సంఖ్య, జీవనోపాధి పరిస్థితులపై పల్లా శ్రీనివాసరావు గారు ప్రత్యక్షంగా ఆరా తీశారు. ఈ సంయుక్త పరిశీలనలో ఆంధ్రప్రదేశ్ సముద్ర మండలి ప్రధాన ఇంజినీర్ పద్మశ్రీ, మండలి సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, విశాఖ పోర్ట్ ఆథారిటీ సూపరింటెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, గంగవరం పోర్టు జనరల్ మేనేజర్ బాపూజీ, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, గంగవరం, దిబ్బపాలెం మత్స్యకార ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యారాడలో ఫిషింగ్ జెట్టి, బ్రేక్‌వాటర్ల నిర్మాణం మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేసే కీలక మౌలిక సదుపాయమని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడంతో పాటు భద్రతను పెంచడంలో ఈ ప్రాజెక్టు ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. అలాగే సంబంధిత అధికారులు తక్షణమే సాంకేతిక అంశాలను సమగ్రంగా పరిశీలించి, వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు అమలులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం తీరప్రాంత అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం పట్ల కట్టుబడి పనిచేస్తోందని పల్లా గారు పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను పునరుద్ధరించి, శాఖల సమన్వయంతో వేగవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. బహుళ శాఖల సమిష్టి కృషితో అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపు వస్తోందని అన్నారు.యారాడ ప్రాంతాన్ని మత్స్యకార రంగంలో అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తవలస బార్ అసోసియేషన్ సభ్యులు



**కొత్తవలస నేటి మనదేశమ్ ప్రతినిధి :–** కొత్తవలస జూనియర్ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఓవి మురళీకృష్ణ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం విజయనగరం జిల్లా కేంద్రంలో గల జిల్లా న్యాయ మూర్తి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన కార్య వర్గాన్ని పరిచయం చేసుకొని కొత్తవలస ప్రాంతంలో ఎక్కు వగా కేసులు ఉన్నందున కొత్తవలస శృంగ వరపు కోట కోట్లను అను సంధానం చేస్తూ కొత్తవలస లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారుఈ కార్య క్రమంలో కార్యదర్శి గవర కృష్ణ మాజీ ఏజీపీ గొడుగుల మహేంద్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ సీనియర్ న్యాయవాది ఎస్ ఎల్ ఎన్ గుప్తా పాల్గొన్నారు

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నం.eT-East-WAT-04-2026
తేది: 31.03.2026

**పని పేరు :**
సీనియర్ డివిజినల్ ఇంజనీర్ / ఈస్ట్ / వాల్తేరు అధికార పరిధి క్రింద A.T/SKV ప్రాసెస్ (సింగిల్ షాట్ క్రూసిబుల్ టెక్నిక్) ద్వారా 60 KG / 60 EI-R260 రైల్స్ కొరకు వెల్డింగ్ పోర్షన్స్ సరఫరా.

**సుమారు పని వ్యయం:**
రూ.55,37,639.88, బయానా: రూ.1,10,800.00
పని పూర్తిచేయు కాలం: 06 (ఆరు) నెలలు

**టెండరు ముగింపు తేది & సమయం :**
22.04.2026న 1500 గం.

సంస్థ లెటర్‌హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ మరియు సకాలంలో అందినప్పటికీ కూడా సదరు టెండర్లపై తపాలా/ కొరియర్/ ఫ్యాక్స్ ద్వారా పంపబడే లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు ఎటువంటి పరిశీలన చేయకుండానే వెంటనే తిరస్కరించబడును.
పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు సహా పూర్తి సమాచారం www.ireps.gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

గమనిక: కాగోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/ మార్పులను గమనించడానికి టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజుల ముందుగా వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసిందిగా సూచించడమైనది.

డివిజినల్ రైల్వే మేనేజర్ (Engg) / వాల్తేరు
PR-17/R/26-27

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే !

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్ల ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజ వాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయిం చాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

## 35వ వార్డు లో వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 06 (నేటి మన దేశమ్) :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ జన్మదిన శుభ సందర్భంగా ఈరోజు 35వ వార్డు లో వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి ఆధ్వర్యంలో జాన్ వెస్లీ గారికి ముందుగా సాలువతో సన్మానించి పూలమాలతో సత్కరించి తదుపరి జాన్ వెస్లీ గారు చేతుల మీదుగా భారీ కేక్ కటింగ్ చేయించి అనంతరం వృద్ధులకు చీరలు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో సౌత్ పబ్లిక్ వింగ్ ప్రెసిడెంట్ జీరు సూర్యనారాయణ రెడ్డి. విశాఖ సిటీ వాణిజ్య విభాగ సెక్రెటరీ కే గంగాధర్.వార్డు పార్టీ వైస్ ప్రెసిడెంట్ గొరుసునాగిరెడ్డి. వార్డు జనరల్ సెక్రెటరీ ఈశ్వరరావు. వార్డు మహిళా ప్రెసిడెంట్ పోలవరపు రమణమ్మ. వార్డు యూత్ ప్రెసిడెంట్ పిల్లి నగేష్. వార్డు వాణిజ్య విభాగ ప్రెసిడెంట్ దొడ్డి కృష్ణవేణి.వార్డు సోషల్ మీడియా ప్రెసిడెంట్ పట్నానమీనా. వార్డు టి. యు.సి. ప్రెసిడెంట్ చంద్రశేఖర్. వార్డు ఐటిఐ విభాగ ప్రెసిడెంట్ చెన్న లక్ష్మణరావు. వార్డు ఎ సి సెల్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్.వార్డు గ్రీవెన్స సెల్ ప్రెసిడెంట్ దొడ్డి గోపికృష్ణ.వార్డు ఆర్టిఐ ప్రెసిడెంట్ మహేష్.వార్డు వాలంటరీ విభాగ ప్రెసిడెంట్ పులి హేమలత. సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్న అనంతగిరి యస్ఐ శంకర్రావు, మరియు సిబ్బంది



**అనంతగిరి, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** అనంతగిరి జూనియర్ కళాశాల సమీపంలోని ప్రధాన రహదారిపై జరిగిన గంజాయి అక్రమ స్వాధీనం మరియు రవాణాకు సంబంధించినది; అనంతగిరి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్, తన సిబ్బంది మరియు మధ్యవర్తులతో కలిసి, వాహనాల తనిఖీని నిర్వహిస్తుండగా UP32DT4901 నెంబరు గల ఒక 'స్విఫ్ట్ డిజైర్ కారులో గంజాయి తరలిస్తుండగా డ్రైవర్ కృష్ణ చెండా (తండ్రి: సాధురామ్ చెండా), వయస్సు సుమారు 24 సంవత్సరాలు, కారు డ్రైవర్, కాంటా గ్రామం, జోలాపుట్ RF పోస్ట్, నందాపూర్ బ్లాక్, కోరాపుట్ జిల్లా, ఒడిశా రాష్ట్రం వ్యక్తి పట్టుబడ్డారు. పోలీసుల నుండి తప్పించుకొని వాహనం వదిలి --నిర్వా రాజ్‌భర్ మరియు పహల్వాన్, అరవింద్ కుమార్ అహిర్వార్ , సౌరభ్ మరియు గుడ్డు రాజ్‌భర్, రాజు, కారు దిగి సమీపంలోని పొదల్లోకి పారిపోయారు. మధ్యవర్తుల సమక్షంలో వాహనాన్ని తనిఖీ చేయగా, కారు డిక్కీలో దాచి ఉంచిన గంజాయి 90 కిలోగ్రాములుగా (సంచికి 30 కిలోల చొప్పున), ఖూ32ఋ4901 నంబరు గల స్విఫ్ట్ డిజైర్ కారును, మరియు ఒక స్యామ్ సంగ్ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్-పోలీసువారు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ గంజాయి సరఫరా చేసిన వ్యక్తి (ఞశీబతీఎవ్రావతీంశీఅ) ముడిలి సాధు, జంత్రి గ్రామం, చిత్రకొండ బ్లాక్, మల్కన్‌గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం, ప్రస్తుతం ఇతను పరారీలో ఉన్నాడు. యస్ ఐ గారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ను కలిసిన ఐఏఎస్ అన్సారి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్




**భీమునిపట్నం ఏప్రిల్ 06 నేటి మనదేశమ్ :** పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి తామీమ్ అన్సారి ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా రాష్ట్ర ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ అయిన పి ఆనంద్ రెడ్డి మరియు జనరల్ సెక్రెటరీ వి.బలరామి రెడ్డి సోమ వారం కలిసారు అదేవిధంగా పాఠశాల విద్యా శాఖలో నాన్ టీచింగ్ స్టాఫ్ కు గల సమస్యలకు సంబంధించి ఒక రెప్రజెంటేషన్ అందజేశారు. ఇందులో ప్రధానంగా, పదోన్నతులు, బీఈడీ డిస్టెన్స్ కు కు అనుమతి మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ వివిధ జిల్లాల నుంచి జిల్లా ప్రెసిడెంట్లు మరియు జనరల్ సెక్రటరీలు అదేవిధంగా స్టేట్ బాడీ యొక్క కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లంవాని వలస రెవెన్యూ గ్రామంలో 24 పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ...

- ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో పుస్తకాల పంపిణీ
- పల్లంవాని వలస గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతం
- రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు





**అనంతగిరి, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** అరకు నియోజకవర్గం అనంతగిరి మండల పరిధిలోని కాశీపట్నం పంచాయతీలో సోమవారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. పల్లంవాని వలస గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో, ప్రభుత్వం జారీ చేసిన రాజముద్ర తో ఉన్న కొత్త పాసు పుస్తకాలను రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వరరావు, తహసీల్దార్ వీరభద్రాచారి, ఎంపీపీ, జడ్పీటీసీ, మండల ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు. రీ-సర్వే అనంతరం ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన 24 పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం తహసీల్దార్ వీరభద్రా చారి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ రైతుల భూములకు భద్రత కల్పించడమే లక్ష్యంగా రీ-సర్వే నిర్వహించి, రాజముద్రతో కూడిన అధికారిక పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాల వల్ల రైతులకు బ్యాంకు రుణాలు పొందడంలోనూ, భూ వివాదాల పరిష్కారంలోనూ ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పాసు పుస్తకం లో ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అన్ని వివరాలు తెలుసుకోవచ్చు. భూ విస్తీర్ణం, ఖచ్చితమైన మ్యాప్ కూడా పొందుపరచడం జరిగింది. తమ చేతుల్లోకి అధికారిక పాసు పుస్తకాలు రావడంతో పల్లం వాని వలస గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో...

స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. తదుపరి పాసు పుస్తకాలు పంపిణీ విషయమై రాష్ట్ర ప్రభుత్వము నుండి ఐవిఆర్ యస్ ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు పట్టదారులు ఏ విధంగా స్పందించాలో అవగాహన కల్పించారు.

## ఏప్రిల్ 7, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**విశాఖపట్నం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్)** :1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) స్థాపించబడిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

2026 సంవత్సరానికి గానూ ఔనూ ప్రకటించిన ప్రత్యేక నేపథ్యం (ఎష్ట్రవఎవ) మరియు ముఖ్యాంశాలు అందరూ తెలుసుకోవాలి.

2026 థీమ్: "ఆరోగ్యం కోసం కలిసి.. విజ్ఞానంతో అడుగులు'ఈ ఏడాది థీమ్ ప్రధానంగా శాస్త్రీయ ఆధారాలు మరియు నమ్మకంపై దృష్టి సారించింది. అపోహలను వీడి, నిజమైన వైద్య విజ్ఞానాన్ని నమ్మడం ద్వారానే ప్రపంచ ఆరోగ్యం సాధ్యమని ప్రపంచ ఆరోగ్యసంస్థ పిలుపునిస్తోంది.

ఈ ఏడాది ముఖ్య ఉద్దేశ్యాలు:

వన్ హెల్త్ : మనుషుల ఆరోగ్యం కేవలం మనుషులపైనే ఆధారపడి ఉండదు. జంతువులు, మొక్కలు మరియు మనం నివసించే పర్యావరణం అన్నీ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనం క్షేమంగా ఉంటామనేదే ఈ 'వన్ హెల్త్' కాన్సెప్ట్.

శాస్త్ర విజ్ఞానంపై నమ్మకం:

సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా, డాక్టర్లు మరియు శాస్త్రవేత్తలు చెప్పే వాస్తవాలను అనుసరించడం.

లి సమిష్టి కృషి: ప్రభుత్వాలు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే మహమ్మారులను మరియు ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోగలం.

మనం ఏం చేయవచ్చు?

వేసవి కాలం వచ్చింది. మామిడి పండ్ల సీజన్ మొదలైంది. నిగనిగలాడే రంగును చూసి మోసపోతే మనం ఆరోగ్యానికి ముప్పు కొని తెచ్చుకున్నట్టే. అన్నీ మామిడి 'పండ్లు' కావు. రంగు చూసి కొంటే కొన్ని సార్లు విషం కొన్నట్టే. మార్కెట్లో విరివిగా రసాయనాలతో మాగబెట్టిన మామిడి పండ్లు కొని తింటే ఆరోగ్యానికి హానికరం. కంటికి కనిపించే రంగును (అపోహ) నమ్మకుండా, దాని వెనుక ఉన్న రసాయన ప్రక్రియను (విజ్ఞానం) అర్థం చేసుకుని జాగ్రత్త పడడమే నిజమైన అవగాహన.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొన్ని చిన్న మార్పులు:

1. ఆహారం: రసాయనాలు లేని సహజ సిద్ధమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడం.

2. వ్యాయామం: రోజుకు కనీసం 30 నిమిషాల నడక లేదా వ్యాయామం.

3.మానసిక ప్రశాంతత: ఒత్తిడి తగ్గించు కోవడానికి ధ్యానం లేదా నచ్చిన వ్యాపకం అలవాటు చేసుకోవడం.

బాధ్యతగా గుర్తించాలి: ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని మనం ఎప్పటి నుంచో వింటున్నాం. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడి వల్ల అనేక కొత్త కొత్త రోగాలు వస్తున్నాయి. అందుకే ఈ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం అనేది కేవలం ఒక రోజు జరుపుకునే వేడుక కాదు. ఈ సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజల ముందుకు తెచ్చిన ఆరోగ్య సూత్రాన్ని జీవితకాలం ప్రజలు ఆచరించాల్సిన అవసరం ఉంది. అందరికీ ఆరోగ్యం అందాలంటే ఆరోగ్యం అనేది ఒక ప్రాథమిక హక్కుగా ఉండాలి.

దీనిని ప్రభుత్వాలు తమ ప్రధాన బాధ్యతగా గుర్తించాలి. ప్రజలందరికీ వైద్యం అన్నివేళలా, ఎక్కడైనా ఉచితంగా అందు బాటులో ఉండే విధంగా చేయాలి.

ఆంధ్రప్రదేశ్ మరియు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలు అందరూ తెలుసుకోవాలి మరియు వినియోగిం చుకోవాలి. డాక్టర్ వెలగపూడి ఉమా మహేశ్వర రావు, మాజీ రిజిస్ట్రార్, ఆంధ్ర విశ్వవిద్యాలయం, లయన్స్ జిల్లా గవర్నర్ (2000-2001), మేనేజింగ్ ట్రస్టీ, లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విశాఖపట్నం.



**అనకాపల్లి, ఏప్రిల్ 06 నేటి మనదేశమ్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనం గా తీసుకున్న" నీటి భద్రత -నీటిసంఘాలు భాద్యత " నియోజకవర్గస్థాయి కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఇరిగేషన్ శాఖ, గ్రౌండ్ వాటర్ శాఖ సమన్వయం తో ఒక బృందాని ఏర్పాటు చేసి ప్రతీ మండలం లో వున్నా చెరువులను 1)ఎప్పటికప్పుడు నిండేచెరువులు 2)సగం నిండే చెరువులు 3)చాలా కాలంగా నిండని లేదా ఎండిపోయిన చెరువులు గా విభజించి నీటి సంఘాలు ద్వారా ఫీడర్ కాలువలు, పాత కాలువలు, నీటి ప్రవాహ మార్గాలు ను MGNREGS నిధులతో అభివృద్ధి చేసి, స్లూయిస్ మరమ్మత్తులు, బండ్లు పునరుద్దరణ,సరప్లస్ వీర్స్ మారమ్మత్తులు, చెక్ డ్యామ్ లు, మరియు కొత్త నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాయకరావుపేట, నక్కపల్లి మండల నాయకులు, అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్యం



# నవ్వే ఆరోగ్యానికి ఎంతో మేలు



ఆయుష్షునుపెంచుకునేందుకు సంతోషంగా ఉండటమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఈ విషయం నమ్మవచ్చంటారా...! నిజమేనని చెబుతున్నారు మానసిక వైద్యనిపుణులు. ఎవరైతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతుంటారో అలాంటివారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఈ మధ్య జరిపిన పరిశోధనల్లో పై విషయం వెల్లడైందని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి ఆయుష్షును పెంచుకోవడానికి మందులు, మాకులు అవసరం లేదని వైద్యులు తెలిపారు. కేవలం హాయిగా జీవితాన్ని గడపడం వస్తే చాలంటున్నారు మానసిక వైద్యనిపుణులు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే..అదేంటంటే...జీవితంలో ప్రతి చిన్న సమస్య వచ్చినాకూడా దానిని పెద్ద భూతద్దంలో చూసి చలించకూడదంటున్నారు మానసిక, ఆరోగ్య వైద్య నిపుణులు. జీవితంలో ఒడిదుడుకులు సహజమే. అలాగని ప్రతి చిన్న విషయానికి తల్లడిల్లిపోవాల్సిన అవసరం లేదంటున్నారు. జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ఎవరైతే తమ జీవితంలో వచ్చే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోగలుగుతారో అలాంటి వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని, వారు జీవితంలో అనుకున్నది సాధించగలరని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు. మనిషిలో అరిషడ్వర్గాలు అనేటివి సహజంగా ఉండే లక్షణాలు. వీటిలో ఈర్ష్య అనే గుణం మనిషిలోని ఆయుష్షును క్షీణింపజేస్తుంది. దీంతో మనిషి త్వరగా మృత్యువుకు దగ్గరవుతుంటాడు. ఇప్పటివరకైతే కేవలం మనిషి ఆయుష్షుకు సుఖం అనేదిమాత్రం ఇదమిద్దంగాచెప్పలేమంటున్నారు వైద్యులు. కాని పరిశోధనల్లో తేలిన విషయాలేమంటే ఎవరైతే సుఖ సంతోషాలతో మానసికంగా ఆనందాన్ని పొందుతుంటారో అలాంటివారు జీవితాంతం ఆరోగ్యంగానూ, ఎక్కువ ఆయుష్షు వరకు జీవిస్తుంటారని మానసిక వైద్యులు తెలిపారు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే ...సానుకూల దృక్పథం (పాజిటివ్ థింకింగ్)తో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. మానసికంగా ఎవరైతే ఆనందంగా ఉంటారో, అలాంటివారు ఎక్కువ కాలం జీవిస్తారని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుడు డాక్టర్. హోవర్డ్ ఎస్. క్రైడ్ తెలిపారు. దీనికి ఆయన ఉదహరిస్తూ... మనో విశ్లేషణ సిద్ధాంతాలను రూపొందించిన సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి తెలియనివారంటూ ఉండరు. అలాంటి వ్యక్తి తన జీవిత కాలంలో సంతోషంగా గడిపినందులకే ఎక్కువ కాలం జీవించారని ఆయన తెలిపారు. 660మందిపై పరిశోధన చేసిన వారిని ప్రశ్నిస్తే వారి సమాధానం ఏంటంటే.. వారు చిన్నప్పుడు ఎంత ఆనందంగా ఉన్నారో...ఇప్పుడుకూడా అంతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపినట్లు పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. తమ వయసు ముదిరేకొద్దీ చాలా సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని వారు సమాధానమిచ్చినట్లు క్రైడ్ తెలిపారు. నిరాశతో జీవితాన్ని గడిపేవారిలో రక్తపోటు సమస్య అధికంగా కనపడుతుంటుందని, నియమానుసారం ఆహారం తీసుకోకపోవడంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. ఇలా నాలుగు సంవత్సరాలు జరిగితే మృత్యువుకు దగ్గరలోనే ఉన్నట్లు భావించాలని వైద్య నిపుణులు తెలిపారు. కాబట్టి ఇలాంటి వారు తమ శరీర బరవుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలంటున్నారు వైద్యులు. అలాగే ధూమపానం, మద్యపానం చేయకుండా నియమానుసారం వ్యాయామంతోబాటు ఆహారం కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు. మనిషి వయసు పెరిగేకొద్దీ తాము తీసుకునే ఆహారంలో కూడా మార్పులు చేయాలని, శారీరక సంబంధాలను క్రమపద్ధతిలో పాటిస్తూ, ఆర్థిక స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలని, శరీరంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మానసిక పరిపక్వతను పెంచుకోవాలని వైద్యులు డాక్టర్. బీకీ లేవీ సూచిస్తున్నారు. తమ ఆయుష్షును పెంచుకునే విషయంలో భాగంగా ముదిమి వయసును నియంత్రించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలనుకూడా పాటించాలని లేవీ తెలిపారు. ముదిమి వయసు ప్రారంభమైందని తెలియడంతోనే సానుకూల ధోరణిని అవలంబిస్తే సమస్యే ఉత్పన్నం కాదని ఆయన సూచిస్తున్నారు. ఆయుష్షును పెంచుకునే విషయంలో భాగంగా తమ వ్యక్తిగత జీవితంలో మార్పులు తీసుకురావాల్సివుంటుంది. వ్యక్తిత్వమనేది స్థిరమైన జీవితం.

## విహారి



# సమ్మోహన రాగాల 'దాండెలి'



చెంగు చెంగున ఎగిరే లేడి పిల్లలు, బుస్ మంటూ గుండెల్లో గుబులు పుట్టించే పాముల బుస బుసలు, కుహు కుహు రాగాలు, కొండ వాగుల కొంటె కబుర్లు, పర్వత శిఖరాగ్రాల చిరునవ్వులు, సెలయేటి గలగలలు.. ఇలా ఒకటేమిటి ఎన్నో అందాలు, మరెన్నో అనుభూతులు.. వీటన్నింటినీ కలిపితే దాండెలి వైల్డ్‌లైఫ్ సాంక్చురీ. పర్యాటకుల స్వర్గధామమైన ఈ ప్రాంతంలోని అరుదైన హార్న్‌బిల్ సమ్మోహనారాగం వినాలంటే.. రాఫ్టింగ్, ట్రెక్కింగ్‌లోని మజాను ఆస్వాదించా లంటే దాండెలి వెళ్లాల్సిందే మరి.

వైల్డ్‌లైఫ్ సాంక్చురీకి ప్రసిద్ధిగాంచిన దాండెలి కర్ణాటక రాష్ట్రంలో ఉంది. దాండెలి అడవి వివిధ రకాల వృక్షజాతులకు, జంతు సముదాయానికి పెట్టిందిపేరు. ఈ అడవి అంతా తిరుగుతూ జంతువులను చూసేందుకు ఇక్కడ ప్రత్యేకమైన సఫారీ జీపులు ఉంటాయి. ఆ జీప్ నడిపే గైడ్‌తో కాస్త ఫ్రెండ్లీ ఉంటే.. ఇక వాళ్లే ఏకధాటిగా.. అక్కడ ఎన్ని జంతువులు ఉంటున్నాయి, సంవత్సరానికి ఎంతమంది టూరిస్టులు వస్తారు.. లాంటి విషయాలతోపాటు అక్కడుండే చెట్లు, పుట్టల చరిత్రలను కూడా పూసగుచ్చినట్లు చెప్పేస్తారు. అలా అడవిలో వెళ్తూ ఉంటే.. 'హార్న్‌బిల్' అనే పక్షి గానం మన చెవుల్ని విపరీతంగా ఆకర్షిస్తుంది. అడవి అంతా వీటి పాటల సందడితో కోలాహలంగా ఉంటుందంటే అతిశయోక్తికాదు. హాయిగా బిల్ గానాన్ని ఎంజాయ్ చేస్తూ ముందుకెళ్తే.. తాచుపాములు, చిరుతపులులు, బెట్లుడతలు (మామూలు ఉడతలకంటే పదిరెట్లు పెద్దవిగా, రంగు రంగులతో ఉంటాయి). పులులు, ఏనుగులు, కోతులు మొదలైన జంతువులెన్నో మనల్ని చాలా దగ్గర్నుంచి పలుకరిస్తూ వెళ్తాయి. దాండెలి సఫారీ తరువాత చూడదగ్గ మరో పర్యాటక ప్రాంతం 'షిరోలీ పీక్'. ఇది ఉత్తర కర్ణాటక ప్రాంతంలోకెల్లా ఎత్తైన శిఖరాగ్రంగా పేరుగాంచింది. ఇక్కడ నిలబడి సూర్యాస్తమయం చూడటం ఒక అద్భుతమైన అనుభూతి. ఈ పర్వత శిఖరంపై నిలుచుని పగలంతా అవిశ్రాంతంగా వెలుగులు విరజిమ్మి మెల్లిమెల్లిగా విశ్రాంతి తీసుకునే సూర్య భగవానుడిని దర్శించటం మనసుకు చెప్పలేనంత ఆనందాన్ని ఇస్తుంది.

అలాగే వాటర్ స్పోర్ట్స్ అంటే ఇష్టపడేవారు 'కాళీ రివర్'ను సందర్శించవచ్చు. కాళీ నది రాఫ్టింగ్‌కు, వైట్ వాటర్ రాఫ్టింగ్‌కు చాలా పేరుగాంచింది. ఈతరానివారు సైతం లైఫ్ జాకెట్లను వేసుకుని రాఫ్టింగ్ చేయవచ్చు. రివర్ రాఫ్టింగ్ అనేదే ఒక సాహసం అనుకుంటే.. ఈతరానివారు సైతం రాఫ్టింగ్‌కు వెళ్లటం మరో సాహసమనే చెప్పాలి. రాఫ్టింగ్ చేసేటప్పుడు ఎంత వేగంగా ముందుకు వెళుతుంటే నీళ్లు కూడా అంతేవేగంగా ముఖాన్ని స్పృశిస్తూ వెళ్తుంటాయి. ఓవైపు భయం, మరోవైపు అడ్వెంచర్ చేయాలనే ఉత్సాహం ఉన్నవారు ఈ నదిచుట్టూ చక్కర్లు కొట్టకుండా మాత్రం వెనుదిరగరు. పైగా కేరింతలు, అరుపులతో ఉత్సాహంగా చుట్టూ ఉన్నవారిని సైతం ఎంటర్‌టైన్ చేయకమానరు.

దాండెలిలో మరో చూడదగిన ప్రదేశం 'కవాలా కేవ్స్'. ఈ గుహలను చేరుకోవాలంటే దట్టమైన అడవిలో నుండి వెయ్యి అడుగులు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ గుహలో పరమశివుడు కొలువుండేవాడని స్థానికుల కథనం. కష్టపడి వెయ్యి అడుగులు పైకి ఎక్కి చూస్తే కనిపించే దృశ్యం ఎవరినైనా ఆశ్చర్య చకితులను చేయకమానదు. ఎందుకంటే ఆ గుహల్లో అతిపెద్ద శివలింగం పవిత్రమైన భావాన్ని కలిగింపజేస్తుంది. ఆ శివలింగాన్ని దర్శించిన అనుభూతి మాత్రం మాటల్లో వర్ణించలేనిది. ఈ ప్రాంతానికి దగ్గర్లోని 'సింథెరిరాక్' కూడా చూడదగ్గ మరో ప్రదేశం. ఇది మూడు వందల అడు గుల ఎత్తు ఉండే గ్రానైట్ కొడ. దాని ప్రక్కనుంచి ప్రవహించే నదిని చూస్తే. ఎవరో చిత్రకారుడు కుంచె పట్టి గీసిన అందమైన చిత్రం కాదు కదా అనిపిస్తుంది. సింథెరి రాక్ ప్రతి ఒక్కరినీ ఆకటుకునే సహజ శిల్పం. ఈ కొండమీద ఉన్న ప్రతి బొరియలోనూ పావురాల గూళ్లు కనిపిస్తుంటాయి.

ఇక ప్రకృతి ప్రేమికులయితే తప్పనిసరిగా చూడాల్సిన మరో ప్రాంతం 'మోలాంగ్'. ఇది దట్టమైన వెదురుచెట్ల వనంలో ఉంటుంది. జింకలు, మలబారు ఉడుతలను ఇక్కడ చూడవచ్చు. క్యాంపింగ్ ఇష్టపడేవారు కాళీ నదికి సమీపంలో టెంట్లు వేసుకుని ఉండవచ్చు. పర్యాటకులు చలిమంట వేసుకుని ఇక్కడ బార్బిక్యు పార్టీలు చేసుకుంటుంటారు కూడా.

'సైక్స్ పాయింట్' చూడదగ్గ మరో పర్యాటక ప్రాంతం. ఇక్కడి నుంచి కాళీ నదీ ప్రవాహం చాలా అందంగా కనిపిస్తుంది. ఎటుచూసినా పచ్చదనంతో పలుకరించే చెట్లు, ఎప్పుడూ కిలకిలలాడే పక్షులు.. పర్యాటకుల సందడి, నీటి ప్రవాహంలో మెరిసిపోయే చేపపిల్లలు.. వీటన్నిం టినీ చూడాలంటే... తప్పకుండా సైక్స్ పాయిం ట్‌కు వెళ్లాల్సిందే. దాండెలి వెళ్లాలనుకునేవారు ముఖ్యంగా బైనాక్యులర్స్‌ను తీసుకెళ్లటం మరువవద్దు. ఎందుకంటే వీటిద్వారా జంతువు లను, పక్షులను దగ్గరగా చూసే అవకాశం ఉంటుంది. అలాగే సంవత్సరం పొడవునా ఏ కాలంలో అయినా ఇక్కడికి వెళ్తే.. ఒక జాకెట్, క్యాప్, టార్చ్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి.

ట్రెక్కింగ్ చేసేవారు మర్చిపోకుండా స్పోర్ట్స్ షూస్‌ను తీసుకెళ్లటం ఉత్తమం. సైట్ సీయింగ్, వైట్ వాటర్ రాఫ్టిం గ్‌లకు అనుకూలమైన కాలం డిసెంబర్ నెల. ఇక పక్షులను తిలకించేందుకు మాత్రం అక్టోబర్ మాసం లో వెళితే సరిపోతుంది. వేసవికాలంలో ఒక్కడ ఉష్ణోగ్రత 33 డిగ్రీల దాకా ఉంటుంది. అదే వర్షా కాలంలో అయితే ఇక్కడ ముఖ్యంగా జూన్ నుంచి సెప్టెంబర్ వరకు భారీ వర్షాలు కురుస్తుంటాయి.

## అందం



# యవ్వనం..మార్గదర్శకత్వం



మనిషి జీవితంలోని వివిధ దశలలో యుక్త వయస్సు (టీనేజ్) ఎంతో కీలకమైనది. ఈ వయస్సులో ఎన్నో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకురకడానికి పరుగులు పెడుతుంటారు. ఈ వయస్సులోనే వారి శరీరంలో ఊహించని మార్పులు చోటుచేసుకోవడం గమనార్హం. దీంతో వారికి బయటి ప్రపంచంతో పరిచయం పెట్టుకోవాలని కూడా తహతహలాడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి తల్లిదండ్రుల తోడు అవసరం. కాని కొంతమంది వారికి వారే వేరొక తోడు కోసం వెతుకులాడుతుంటారు. ఈ వయస్సులో వారిని ముందుకు నడిపించడానికి ఒక మార్గదర్శకుడు లేక మార్గదర్శకురాలు కావలంటున్నారు మానసిక వైద్యనిపుణులు. అది తల్లిదండ్రులు కావచ్చు లేదా స్నేహితులు కావచ్చు. వీరిలో ఎవరైనా కూడా వారికి తోడుగా వుండాలని కోరుకుంటుంటారు. యుక్త వయస్సులోకి ప్రవేశించిన పిల్లల్లో శారీరకంగా, మానసికంగానే కాకుండా వారి ఆలోచనలలో కూడా చాలా మార్పులు సంభవిస్తాయి. ఈ వయస్సులో వారికి బయటి ప్రపంచం ఆకర్షణీయంగా కనపడుతుంది. లోకం కొత్త కొత్తగా కనపడుతుంది. దీంతో వారిలో హింస, కోపం, మద్యం తీసుకోవడం, వివిధ మత్తు పదార్థాలకు బానిస కావడం, అమ్మాయిలు...అబ్బాయిల పట్ల, అబ్బాయిలు...అమ్మాయిల పట్ల ఆకర్షితులవడం తదితర మార్పులు సంభవిస్తాయి. ఇలాంటి తరుణంలో వారికి మంచి మార్గదర్శకులు లభించకపోతే వారు చెడు మార్గాల వైపు ఆకర్షితులౌతారు. దీంతో వారి భవిష్యత్తు అంధకార కూపంలో మునిగి పోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యుక్త వయస్సు (టీనేజ్) లో ఏర్పడే స్నేహాల వలన వారి జీవితం ఆధారపడి వుంటుంది. అది తమ జీవితాన్ని స్వర్ణమయం చేసుకోవచ్చు లేదా అంధకారమయంగాకూడా చేసుకోవచ్చు. ఈ వయస్సులో పిల్లలు తమ కోపిష్టి తల్లిదండ్రులను ఏమాత్రం సమర్థించరు. వారికి కావాల్సింది మంచి తోడు, మార్గదర్శకులని పరిశోధకులు తెలిపారు. మరి మామాట కూడా కాస్త వినండి... యుక్త వయస్సులోవున్న పిల్లలను తమ తల్లిదండ్రులు ఇంకా చిన్న పిల్లలుగానే చూస్తారు. ఆ తర్వాత వారు కాస్త సర్దుకుంటారని ఊరుకోకూడదు. అది తల్లిదండుల అపోహనని విశ్లేషకులు పేర్కొన్నారు. నేటి పిల్లలే రేపటి పెద్దలు. వారికున్న స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వారిని ఓ కంట కనిపెట్టడం మంచిది. అంతే కాని తీవ్రంగా మందలించడం, దూషించడం చేయకూడదు. వారితో సానుకూలంగా వ్యవహరించాలే తప్ప కఠినంగా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించకూడదని వారు పేర్కొన్నారు. యుక్తవయస్సులోకొచ్చిన తర్వాత వారికి ప్రేమ, సెక్స్‌కోరికల పట్ల విపరీతమైన కోరికలు కలుగుతాయి. తమ శరీరంలో జరిగే మార్పులు పరిశర ప్రభావాలాను వారు నిత్యం గమనిస్తుంటారు. దీంతో అదేంటో తెలుసుకోవాలనే తపన విపరీతంగా వుంటుంది. ఇలాంటి సమయంలో వారికి ఓ తోడు అవసరం. ఈ సందర్భంలో తల్లిదండ్రులు తమ పిల్లలతో ఓ స్నేహితునిగా మెలగడానికి ప్రయత్నం చాలి. దీంతో వారి మనసులోనున్న అలజడికి సమాధానంగా మీ స్నేహం వారికి తోడ్పాటవుతుంది. వారికి ఇంకేవైనా సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించండి. మీ ఆప్తుల సలహాలు తీసుకోవచ్చు ఒక వేళ మీ పిల్లలు వారి ఆరోగ్యం, ప్రేమ, తదితర విషయాలకు సంబంధించి మీతో మాట్లాడడానికి సంకోచిస్తుంటే మీకు పూర్తిగా నమ్మకస్తులైన ఆప్తులతో మాట్లాడి వారి ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించండి. దీంతో మీ పిల్లలు తమ మనసులోనున్న బరువును తగ్గించిన వారవుతారు. మీకు సహాయపడే ఆ ఆప్తుడు లేదా ఆప్తురాలు బయటివారే కానవసరం లేదు. మీ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు కావచ్చు. వీలైతే వైద్యులు, మానసిక సలహా నిపుణుల అవసరం కూడా తీసుకోవచ్చు. ఇలా చేస్తే వారి మానసిక పరిస్థితిని మీరు అర్థంచేసుకుని వారికి తోడుగా నిలబడగలరు. మీకున్న ప్రతి సమస్యను బాధలను సంయమనంతో పరిష్కరించుకోవచ్చు. మీరు మీ పిల్లల యొక్క ప్రశ్నలకు సరైన సమాధానాలను ఇవ్వకుండా వారితో కోపంగా వ్యవహరిస్తే మీరు వారి మనసును గెలవలేరు. అంటే మీ పట్ల వారికి ఏ మాత్రం ప్రేమాభిమానాలుండవు. జీవితంలో ఎవరి తోడైనా కావచ్చు. ఆ తోడు జీవితాన్ని పూలపాన్పు చేయనూవచ్చు లేదా ముళ్ళపొదలుగానూ మార్చవచ్చు. మీ టీనేజ్ పిల్లలతో ఓ క్రమశిక్షణ కలిగిన తల్లిదండ్రులుగానే కాకుండా స్నేహితులుగా మెలగడానికి ప్రయత్నించండి.

## ఆర్థికం






# ఎడాపెడా కొనేస్తున్నారా? 30 రోజులు ఆగండి

ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్‌లో ఆఫర్లు కనిపించగానే కొందరు ఆకర్షితులవు తుంటారు. అవస రం లేకపోయినా కొనడానికి సిద్ధపడి పోతుంటారు. కేవలం ఆఫర్లు బాగున్నాయనే ఒకే ఒక్క కారణంతో కొనేస్తుంటారు. సరే ఎప్పుడైనా అయితే ఓకే.. ప్రతిసారీ ఇలానే అనిపిస్తే..? వెనుకా ముందు చూడకుండా ఎడాపెడా కొనేస్తే? మీ ఆర్థిక ప్రణాళికే ప్రమాదంలో పడొచ్చని చెబుతున్నారు నిపుణులు. మరి ఇందుకు ఏం చేయాలి?

మీరు నెలకు రూ.60,000-70,000 కంటే ఎక్కువ సంపాదిస్తుంటే అందులో కొంత మొత్తాన్ని మీ ఇష్టాలు, విలాసాల కోసం ఖర్చు చేయడం పెద్ద తప్పు కాదు. అయితే అత్యవసరం కాని వస్తువులను కొనుగోలు చేయడం మాత్రం మంచిది కాదు. మీకు బాగా నచ్చినప్పుడు లేదా మంచి ఆఫర్ ఉన్నప్పుడు మీకు అవసరమయ్యే వాటినే కొనుగోలు చేయాలి. ఇటువంటి అనుకోకుండా చేసే కొనుగోళ్లు.. మీకు తెలీకుండానే మీ ఆర్థిక ప్రణాళికను కాలక్రమేణా దెబ్బతిస్తాయి. అయితే ఇక్కడ ఎంత డబ్బు వెచ్చించామన్నది కాదు.. అదో అలవాటుగా మారుతోందన్న విషయాన్ని మీరు ముందుగా గుర్తించాలి. అలాంటి వారి కోసమే.. 30 రోజుల నియమం. ఇది ఆలోచించకుండా ఖర్చు చేసే అలవాటును అధిగమించడంతో పాటు ఆర్థిక క్రమశిక్షణను నేర్పుతుంది. భవిష్యత్‌లో మంచి నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగపడుతుంది.

ఎలా పనిచేస్తుంది? ఈ నియమం చాలా సులభం. మీరు ఏదైనా కొనాలనుకుంటే దాన్ని కొనుగోలును ఓ 30 రోజులు వాయిదా వేయండి. అప్పటికీ మీరు ఆ వస్తువును కొనాలనుకుంటే అప్పుడు తీసుకోండి. ఆ 30 రోజుల తర్వాత మీరు దాని గురించి మరిచిపోతే లేదా మీకు అది అవసరం లేదని నిపిస్తే ఆ డబ్బు ఆదా అయినట్లే. ఆఫర్లు, డిస్కౌంట్లు చూసి ఆకర్షితులై ఖర్చుల నియంత్రించలేక వస్తువులను కొనుగోలు చేసేవారైతే మీకు ఈ 30 రోజుల నియమం సాయపడుతుంది. దీన్ని మరింత కచ్చితంగా పాటించాలనుకుంటే వస్తువు ధరకు సమానమైన డబ్బును ఒక కవరులో పెట్టి 30 రోజులు పక్కన పెట్టండి.


లేదంటే 30 రోజుల పాటు డిపాజిట్ చేయండి. మీకు అవసరం లేని డబ్బును ఇందుకు కేటాయించాలి. ఒక విధంగా, మీరు కొనుగోలు కోసం బడ్జెట్‌ను పక్కన పెట్టారు. 30 రోజుల తర్వాత ఆ వస్తువు మీకు అవసరం లేదనుకుంటే ఆ మొత్తాన్ని మీ భవిష్యత్ లక్ష్యాల కోసం పెట్టుబడి పెట్టండి. ప్రారంభంలో ఈ నియమం నచ్చకపోవచ్చు. కానీ ఇలాంటి కొన్ని సందర్భాలు ఎదురైతే దాని లాభం మీరే తెలుసుకుంటారు. దీంతో కాలక్రమేణా మీరు అనుకోకుండా చేసే నియంత్రించుకోగలుగుతారు.



# పోయిన సొత్తును వెతికి పట్టుకున్న పెందుర్తి పోలీసులు

## పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు





**కొత్తవలస, ఏప్రిల్ 06 నేటిమనదేశమ్ పెందుర్తి ప్రతినిధి :-** ఈనెల రెండవ తారీఖున వంకదార ఈశ్వరరావు, అనే వ్యక్తి పెందుర్తి మండలం కృష్ణరాయపురం నివాసం ఉంటుండగా తాను తన భార్యతో కలసి వాళ్ళ స్వంత వూరు వెళ్ళు నిమిత్తం ఇంట్లో విలువైన వస్తువులు ఉంటే దొంగలు పడతారనే భయంతో తేదీ 02.04.2026 న ఉదయం 11:45 గంటల సమయంలో ఒక బ్యాగ్ లో బంగారు ఆభరణాలు (1) ఒక బ్రేస్‌లెట్,(2) ఒక ఉంగరం,(3) లాకెట్‌తో కూడిన ఒక గొలుసు, (4) నాలుగు జతల చెవి దిద్దులు మొత్తం సుమారు 8 తులల మరియు వెండి వస్తువులు (1) 8 జతల దీపపు కుందులు, (2) ఒక పళ్ళెం, (3) 8 గిన్నెలు, (4) పంచపాత్ర, (5) అగరబత్తి స్టాండ్, (6) లక్ష్మీదేవి మరియు వినాయక విగ్రహాలు, (7) ఒక చిన్న పళ్ళెం సుమారు 1.5 నెస్త్రం గలవి తీసుకొని నాయుడు తోట దగ్గరలో ఉన్న వాళ్ళ బంధువుల ఇంటికి వెళ్లి తాము ఊరికి వెళ్తున్నామని వస్తువులను భద్రపరచాలని కోరగా అయితే వాళ్ళు కూడా ఊరికి వెళ్తామని చెప్పడం తో నాయుడు తోట జంక్షన్ నుంచి వేపగుంట కూడలి వైపు తిరిగి వస్తుండగా తన స్కూటీ లో ఉన్న బ్యాగు ఎక్కడ పడిపోయిందో చూసుకోలేదని వెంటనే తాను వెనక్కి తిరిగి వెళ్ళి తన సంచి కోసం వెతికినా కనిపించలేదు అని పెందుర్తి క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంకబ్రాత బాగ్చి ఆదేశాల మేరకు ఖ. లతా మాధురి, DCP-Crimes, A.నరసింహ మూర్తి, I/c charge ACP-Crimes పర్యవేక్షణలో వెస్ట్ సబ్ -డివిజన్ Crime Inspector l వీ,చంద్ర మౌళి అద్వర్యం లో SI. డి.సూరి బాబు మరియు వారి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని 3 టీంలు గా విడిపోయి, సదరు పిర్యాదు వెళ్ళిన రూట్ లలో cc footages పరిశీలించి, మరియు కొ వ రా ం డ్ కంట్రోల్ కి వెళ్ళి వేరిఫై చేసినారు, తదుపరి స్థానికంగా ఉన్న cc footages ను పరిశీలన చేయగా బ్యాగ్ ను ఒక వ్యక్తి రోడ్డు పై నుంచి తీసుకొని నడుచుకుంటూ వెళ్ళడం గమనించ మని అతను వెళ్ళ రూట్ లలో రెండు రోజులుగా నాయుడు తోట,సాయి మాధవ నగర్, భరత్ నగర్ , శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్, పల్లినారాయణపురం ఏరియాలలో cc footages పరిశీలన చేయగా ఆ వ్యక్తి ఫోటో ను ఫుటేజ్ నుంచి సేకరించి మొత్తం ఆ ఏరియా లలో షాప్ లలో ను మరియు చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో గాలించి చివరకు ఆ వ్యక్తిని గుర్తించామని వ్యక్తి వద్ద నుండి బ్యాగ్ ను స్వాధీన పరుచుకుని అందులో ఉన్న బంగారు మరియు వెండి ఆభరణాలను ఫిర్యాదుదారుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించ జరిగిందని తెలిపారు పోయిన బంగారు వెండి ఆభరణాలు దొరకడంతో సదరు బాధితుడు ఆనందానికి అవధులు లేకుండా పోయా ఫిర్యాదు చేసిన రెండు రోజుల్లోనే పెందుర్తి పోలీసులు స్పందించి బంగారు మరియు వెండి వస్తువులను ను తిరిగి అందజేయడంతో ఫిర్యాదుదారుడు ఆనందం వ్యక్తం చేశారు.

తాను మరియు తన కుటుంభ సభ్యులు ఎల్లవేళలా పోలీస్ శాఖకు ఈ విచారణలో పాల్గొన్న WHC T.పద్మజ, HC V.పెరయ్యనాయుడు, HC G.H  E, PC మహేష్, శాంతి కుమార్ గార్లకి WHC T.పద్మజ, HC V.పెరయ్య నాయుడు, HC G.నాగరాజు, PC మహేష్ , శాంతి కుమార్‌లకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపు రుణపడి ఉంటామని అన్నారు.

# మోడల్ కాలనీగా షీలానగర్ అభివృద్ధి



**గాజువాక, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** షీలానగర్ కాలనీని ఒక మోడల్‌గా షీలానగర్ అప్‌కీప్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధి చేసి చూపించిందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 69వ వార్డులో ఉన్న షీలానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ కాలనీ అభివృద్ధికి చాలా కృషి చేసిందని చెప్పారు. ఇంకా కాలనీ అభివృద్ధికి ఏవైనా సహాయ సహకారం కావాలంటే తాను అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి వై.సత్యవతి మాట్లాడుతూ, ఈ కాలనీ 1981 సంవత్సరంలో ఏర్పడిందని, అప్పటి నుంచి కాలనీ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అభివృద్ధికి కషి చేస్తూనే ఉన్నామని తెలిపారు. షీలానగర్‌లో రెండు పార్కులను జీవిఎంసి నిర్మించిందని, కాలనీ సొంత నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. కొన్ని స్థలాలలో జిమ్ ఐటమ్స్, పిల్లలు ఆడుకోవడానికి జారుడు బల్లలు ఉయ్యాలలు ఏర్పాటుచేశా మన్నారు. కాలనీ వాసులందరూ ఐక్యమత్యంతో ఉంటే ఏ సమస్య వచ్చినా ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారు లను సంప్రదించి చేసుకోగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయ కులు పివిఎస్ఎన్.రాజు, ఎస్.సత్యారావు, సుబ్బరాజు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, కృష్ణమోహన్, జిసిఎస్.నాయుడు, కాలనీవాసులు భవాని, లక్ష్మి, జి.మణి, జానకి, శరత్‌చంద్ర, ఐ.గాంధీ, అర్జునరావు, గోపాలరాజు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ధర్నా

- భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలి
- 2020 సెప్టెంబర్ 7 నుంచి పెండింగ్లో ఉన్న క్లైమ్ లన్ని ఇవ్వాలి
- సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి
- విజయనగరం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




**విజయనగరం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధరించి 2020 సెప్టెంబర్ 7 నుంచి పెండింగ్లో ఉన్న క్లైమ్ లన్ని చెల్లించాలని విజయనగరం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సి ఐ టి యు) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి బి. రమణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కే.అసరప్పడు, సిఐటియు జిల్లా కోశాధికారి ఏ.జగన్మోహన్రావు లు మాట్లాడుతూ .... ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2020 సెప్టెంబర్ 7 నుంచి గత ప్రభుత్వం సంక్షేమ బోర్డుని నిలిపివేసిందని, గత 5 సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్స్, డెలివరీ, వివాహ, డెత్ , పాక్షిక, పూర్తి అంగవైకల్యం సంభవించే సందర్భంలో సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ అన్ని అమలు కాకపోవడంతో నిర్మాణ కార్మికులు ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇసుకపై కొంత సడలింపు ఇచ్చిన సంక్షేమ పథకాల అమల్లో జాప్యం చేసిందన్నారు. గత సంవత్సర కాలంగా పోరాడితే 2026 మార్చి ఒకటి నుంచి నిర్మాణ కార్మిక బిడ్డలకు వివాహానికి 40000, ప్రసూతి కి 20000, మట్టి ఖర్చులు 20,000/- , సహజ మరణానికి 60000 ప్రకటించిందని, వీటిని కార్మిక శాఖ ద్వారా మాత్రమే అమలు చేయాలన్నారు. వీటితోపాటు యాక్సిడెంట్లు బెనిఫిట్ 10 లక్షలు, పాక్షిక, పూర్తి అంగ వైకల్యానికి 5 లక్షలు, పిల్లలకు స్కాలర్షిప్స్, కార్మికులకు పనిముట్లు సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలన్నారు. 2020 సెప్టెంబర్ 7 నుంచి పెండింగ్లో ఉన్న క్లైమ్ లు చెల్లించాలని, రెన్యువల్ ,రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని, 50 సంవత్సరాల పూర్తయిన కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీటికి ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదని, నిర్మాణ చెస్ నుంచి వచ్చిన డబ్బులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మికులను పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు బలసా శ్రీను, నాయకులు పెంటయ్య, రమణ, అప్పలనాయుడు, భాస్కర్ రావు, రామారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులు కేటాయింపు

## స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు అధికారుల పర్యవేక్షణలోనే పంచాయతీలు




**కొత్తవలస, ఏప్రిల్ 06, నేటి మనదేశమ్ ప్రతినిధి :-** గ్రామపంచాయతీల ప్రజా ప్రతినిధులు ఐదేళ్ల పాలన ఈనెల రెండవ తారీకున ముగియడంతో మళ్లీ స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే వరకు గ్రామ పంచాయతీలకు ప్రత్యేకత అధికారులు కేటాయింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం తొ జిల్లా అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు కొత్తవలస మండలంలో గల 28 గ్రామ పంచాయతీలకు ఏడుగురు ప్రత్యేక అధికారులను కేటాయించగా దెందేరు, తుమ్మకపల్లి, గ్రామపంచాయతీలకు పంచాయతీ రాజ్ డిఇ. సి.హెచ్.వి.స్వామి నాయుడును, చినరావుపల్లి, చిన్నిపాలెం, మంగళపాలెం,రామలింగాపురం, గ్రామపంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో జి రాజశేఖర్, అప్పన్న పాలెం, నిమ్మలపాలెం,రెల్లి, ఉత్తరపల్లి,గ్రామపంచాయతీలకు మండల తాసిల్దార్ మండల తాసిల్దార్ కే రామలక్ష్మి, దేవాడ,గొల్లలపాలెం, ముసిరం, వియ్యంపేట, గ్రామ పంచాయతీ లకు మండల వ్యవసాయ శాఖ ఏవో కెవి రాంప్రసాద్, అప్పన్నదరపాలెం, కంటికాపల్లి, కాటికాపల్లి, గ్రామాలకు పంచాయతీరాజ్ డిప్యూటీ ఎంపీడీవో ఎం శ్రీదేవి, చింతలపాలెం, కొత్తవలస, దేశభక్తినిపాలెం, సంతపాలెం,వీరభద్రపురం, గ్రామపంచాయతీలకు మండల ఎంపీడీవో సంజీవని రమణయ్య,చీడివలస, గనిశెట్టిపాలెం, గులివిందాడ,గ్రామాలకు మండల పశు సంవర్ధక శాఖ అధికారి టి.టి.ఎం.కణం నాయుడును, ప్రత్యేక అధికారులుగా కేటాయిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం వచ్చేవరకు గ్రామపంచాయతీల పరిపాలన సౌలభ్యాలని ప్రత్యేక అధికారుల చేతులలోనే ఉండనున్నాయి.

# మూలపేట పోర్టు నిర్వాసితుల కాలనీల్లో

## మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం) ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** మూలపేట పోర్టు నిర్వాసితుల ఆర్అండ్ఆర్ కాలనీలను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి సందర్శించారు. కాలనీల్లో తాగునీటి సమస్యలను పరిశీలించిన ఆయన, 90 రోజుల్లో తాగునీటి సౌకర్యం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నీటి భద్రత, సాగు నీటి సంఘాల బాధ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన నీటి సంరక్షణ కార్యక్రమంపై అధికారులు శ్రద్ధ చూపాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచాలని పిలుపునిచ్చారు. చెరువులను నింపడం, ఇంకుడు గుంతలు, చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణ చేపట్టాలని, 100 రోజుల్లో భూగర్భ జలాల పెంపుపై నీటి సంఘాలు క్షేత్రస్థాయిలో పని చేయాలని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 300 అడుగులు తవ్వినా నీరు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమని చెప్పారు. మరో మూడు నెలల్లో వర్షాకాలం ప్రారంభమవు తుందని, అప్పటికి మూడు మీటర్లలోనే నీరు లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. "భూమిలో నీరు ఉంటే అది రిజర్వ్ బ్యాంక్‌లాంటిది" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 60 వేల నీటి సంఘాలు ఉన్నాయని గుర్తుచేసిన మంత్రి, రైతులకు సాగునీరు, పరిశ్రమలకు నీటి సరఫరా కోసం ముందస్తు ప్రణాళిక అవసరమని తెలిపారు. అలాగే, 2014–19 కాలంలో వంశధార రిజర్వాయర్ పనుల్లో 96 శాతం పూర్తి చేశామని, రిజర్వాయర్ కోసం ఐదు గ్రామాలను ఖాళీ చేయించి రూ.500 కోట్లు చెల్లించామని వెల్లడించారు. తమ ప్రభుత్వం తర్వాత ఆ ప్రాజెక్టుపై ఖర్చు జరగలేదని విమర్శించారు. నేరడి బ్యారేజ్ వివాదానికి ట్రిబ్యునల్ గ్రీన్ సిగ్నల్ రావడం జిల్లాకు పెద్ద విజయమని పేర్కొన్న మంత్రి, దీనికోసం తమ ప్రభుత్వం 18 నెలలు కోర్టులో పోరాడిందన్నారు.

ఈ అంశంపై వైసీపీ నాయకులు స్పందించలేదని విమర్శిం చారు. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్‌లో గత ప్రభుత్వంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం బిల్లులు క్లియర్ చేసి పనులు తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. నేరడి బ్యారేజ్ పూర్తైతే లిఫ్ట్ ఇరిగేషన్ అవసరం తగ్గుతుందని వివరించారు. గత ప్రభుత్వం మూలపేట పోర్టు నిర్వాసితులను పట్టించుకోలేదని విమర్శించిన మంత్రి, ప్రస్తుతం దేవునల్తాడ నుంచి పైపుల ద్వారా వంశధార నీటిని తాగునీటిగా సరఫరా చేస్తున్నామని తెలిపారు.

# జులైలో లేదా ఆగస్టులో ఎయిర్‌పోర్టు ప్రారంభం



**భోగాపురం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సంబంధించి సన్నాహాలు వేగంగా కొనసాగుతున్నాయని రహదారులు, భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్ రెడ్డి వెల్లడించారు. విమానాశ్రయాన్ని జులై 5, 8 లేదా ఆగస్టు 17, 19 తేదీలలో ఏదో ఒక రోజున ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి అపాయింట్మెంట్, ఆ రోజులలో మంచి రోజు చూసి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రాయ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో మంత్రి మాట్లాడారు. 2014లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగినప్పటికీ, గత ప్రభుత్వ కాలంలో పనులు మందగించాయని విమ ర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి క్రెడిట్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని చెప్పారు. ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధి పనులు కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టు పనులు 98.74 శాతం పూర్తయినట్లు చెప్పారు. విశాఖపట్నం నుండి 7 ప్రాధాన్య రహదారుల అభివృద్ధి పనులు ప్రగతిలో ఉండగా, ఆనందపురం జంక్షన్ వద్ద ఎలివేటెడ్ రోడ్ డిపిఆర్ తయారీ జరుగుతోందని తెలిపారు. బీచ్ రోడ్ కారిడార్ అలైన్‌మెంట్ ఫైనలైజేషన్ పూర్తయిందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించానని మంత్రి కొండపల్లి శ్రీని వాస్ తెలిపారు. విమానాశ్రయానికి అనుసంధాన రహ దారుల అభివృద్ధిపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలిపారు. విశాఖపట్నం నగరం నుండి విమానాశ్రయానికి సులభ రాకపోకల కోసం చేపడుతున్న రోడ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించామన్నారు. ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ ఉత్తరాంధ్రకు మణిహారమని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, నెల్లిమర్ల, విజయనగరం ఎమ్మెల్యేలు లోకం మాధవి, అదితి గజపతి రాజు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఎయిర్‌పోర్టు అథారిటీ ఎమ్‌డి ప్రవీణ్ ఆదిత్య, ఎయిర్‌పోర్టు సిఇఒ అన్వర్ బీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

**కొమరాడ (నేటి మనదేశమ్) :** మండలంలోని మధ్యాహ్నం వరకు ఒకవైపు ఎండతో మరోవైపు ఉక్క పాతతో ఇబ్బందులు పడుతున్న సమయంలో సాయంత్రం నుంచి ఒకసారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకున్నాయి. మండలంలోని స్వామినాయుడు వలస, అర్తాం, కోటిపాం, గుమడ, కొమరాడ తదితరు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఏకధాటిగా సుమారు గంట పాటు వర్షం పడడంతో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా చేరింది. పలు ప్రాంతాల్లో భారీ వర్షం, గాలులతో పాటు వడగళ్లతో కూడిన భారీ వర్షం పడింది.

# ఢిల్లీ అసెంబ్లీ ఆవరణలోకి
## దూసుకువెళ్లిన కారు



న్యూఢిల్లీ : ఓకారు ఢిల్లీ అసెంబ్లీ ఆవరణలోకి దూసుకువెళ్లింది. మాస్క్ ధరించిన ఒక వ్యక్తి కారుతో అసెంబ్లీ ఆవరణలోకి దూసుకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 2.00గంటల సమయంలో గేట్ నెం.2ను బద్దలు కొట్టుకుని కారు లోపలికి ప్రవేశించిందని అన్నారు. ఆ కారు ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగి ఉందని అన్నారు. డ్రైవర్ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా కార్యాలయం వైపు వెళ్లాడని, అక్కడ పూలు ఉంచి వెనుతిరిగినట్లు అసెంబ్లీ అధికారి ఒకరు తెలిపారు. అనంతరం డ్రైవర్ సహా ఇద్దరిని ఉత్తర ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి పలుమార్లు బాంబు బెదిరింపుల వచ్చిన సంగతి తెలిసిందే.

# వారు మమ్మల్ని మోసం చేశారు
## ట్రంప్ వ్యాఖ్యలు



పశ్చిమాసియాలో ఘర్షణల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమాల్లోఎప్పుడూ ఏదోఒక పోస్టు పెడుతూనే ఉన్నారు. తాజాగా ఇరాన్ జనాభాలో పది శాతం వరకు ఉండే కుర్దుల గురించి మాట్లాడారు. వారు తనను మోసం చేశారనే అర్థంలో వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధానికి ముందు ఇరాన్ (×త్ఝుఅ)లో కొన్నివారాల పాటు ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో నిరసన కారుల కోసం అమెరికా ప్రభుత్వం రహస్యంగా ఆయుధాలు పంపింది. వాటిని కుర్దుల ద్వారా ఆందోళన కారులకు చేరవేసే యత్నం చేసింది. ఈ విషయంపై ట్రంప్ ఓ అమెరికా మీడియా సంస్థతో మాట్లాడారు. "కుర్దుల ద్వారా చేరవేయాలనే ఉద్దేశంతో భారీ సంఖ్యలో తుపాకులు పంపాం. కానీ అవి నిరసనకారులకు ఇవ్వకుండా వారివద్దే ఉంచుకున్నారు అనుకుంటున్నా" అని ట్రంప్ అసహనం వ్యక్తంచేశారు.

# ఐఆర్‌జిసి ఇంటెలిజెన్స్ చీఫ్ హత్య
## - ఇరాన్ మీడియా



టెహ్రాన్ : ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) ఇంటెలిజెన్స్ చీఫ్ మాజిద్ ఖాదేమిని అమెరికా హత్య చేసినట్లు ఇరాన్ మీడియా ప్రకటించింది. ఇజ్రాయిల్ వైమానిక దాడుల్లో మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ మరణించిన తర్వాత, 2025లో మాజిద్ బాధ్యతలు స్వీకరించారు. ఇరాన్ భద్రతా వ్యవస్థలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన .. దశాబ్దాల పాటు గూఢచర్య, శత్రువుల గూఢచర్యాన్ని భగ్నం చేసే బాధ్యతలు చేపట్టారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌కు ముందు ఇంటెలిజెన్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ హెడ్‌గానూ ఉన్నారు. ఇరాన్ రక్షణ శాఖలో ఉన్నత పదవులను నిర్వహించారు.

ఇరాన్‌పై మరోసారి ట్రంప్ మరోసారి బెదిరింపులు

ఇరాన్‌పై మరోసారి ట్రంప్ బెదిరింపులకు దిగారు. గడువులోగా (సోమవారం నాటికి) హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవకపోతే, ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలు వంటి పౌరమౌలిక సదుపాయాలపై దాడి చేస్తామని పేర్కొన్నారు. ఉచ్చరించలేని పదాలతో ఉన్న పోస్ట్‌ను ఆదివారం తన సోషల్‌మీడియా ట్రూత్‌లో తెలిపారు. ఇరాన్‌లో మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని బెదిరించారు.

"ఇరాన్‌లో మంగళవారం విద్యుత్ కేంద్రాల దినోత్సవం, వంతెలన దినోత్సవం.. అన్నీ కలిపి ఒకే రోజు జరగనున్నాయి. ఇటువంటిది మరెక్కడా ఉండదు. ఆ........జలసంధిని తెరవండి.. రా, .... లేదంటే మీకు నరకమే... చూస్తూ ఉండండి.. అల్లాకి స్తుతులు " అని ట్రూత్‌లో పేర్కొన్నారు. మార్చి 26న ట్రంప్ పదిరోజుల డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే.

ఈ బెదిరింపులపై ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ మిషన్ స్పందించింది. "ఇరాన్ పౌరుల మనుగడకు అత్యవసరమైన మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని ట్రంప్ మరోసారి బహిరంగంగా బెదిరిస్తున్నారు" అని పేర్కొంది. "ఇటువంటి తీవ్రమైన యుద్ధ నేరాలను నివారించాల్సిన చట్టపరమైన బాధ్యత అంతర్జాతీయ సమాజానికి, అన్ని దేశాలకు ఉంది. వెంటనే చర్యలు తీసుకోవాలి. రేపటికి ఆలస్యం అవుతుంది" అని తెలిపింది.

# మా దగ్గర నుంచి
## చమురు కొనుగోలు చేయవచ్చు: ఇరాక్



తమ దేశం చమురు విక్రయాలకు సిద్ధంగా ఉందని ఇరాక్ ప్రపంచ దేశాలకు సందేశం పంపింది. హర్మూజ్ గుండా ఆ దేశ చమురు రవాణాకు ఇరాన్ అనుమతిం చినట్లు మీడియా కథనాలు పేర్కొన్న అనంతరం.. ఇరాక్ ప్రభుత్వ చమురు విక్రయ సంస్థ సోమో (ూమీూ) ఈ ప్రకటన వెలువరించింది. 24 గంటల్లోగా ముడి చమురు నౌకల నామినేషన్లు, ఒప్పంద పరిణామంతో సహా తరలింపు షెడ్యూళ్లను పంపాలని వినియోగదారులను కోరింది. ఇరాక్‌లోని బస్రా ఆయిల్ టెర్మినల్ (దీూ), దాని అనుబంధ సౌకర్యాలతో సహా అన్ని చమురు లోడింగ్ టెర్మినల్స్ పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయని.. ప్రపంచ దేశాలకు చమురు రవాణా చేయడానికి తాము పూర్తి సంసిద్ధతతో ఉన్నామని సోమో పేర్కొంది. ఇరాక్ నుంచి భారీగా చమురు కొనుగోలు చేసే దేశాల్లో భారత్ కూడా ఒకటి. యుద్ధం మొదలైన అనంతరం ఇరాన్ హర్మూజ్‌పై నిబంధనలు విధించడంతో ఇరాక్ నుంచి చమురు సరఫరా నిలిచిపోయింది.

# ఇరాన్‌పై యుద్ధం..
## 48 గంటల్లో ఆయుధాల ఖర్చు రూ.51వేల కోట్లు



గడిచిన పది రోజులుగా ఇరాన్‌పై అమెరికా భీకర స్థాయిలో దాడులు చేస్తోంది. ఇందు కోసం అత్యాధునిక ఆయుధాలను వాడుతోంది. ఇలా యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే 5.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ.51వేల కోట్లు) విలువైన ఆయుధ సామగ్రిని అమెరికా వినియోగించినట్లు వాషింగ్టన్ పోస్ట్ కథనం వెల్లడించింది. సైనికులు, యుద్ధవిమానాలు లేదా నౌకా దళాలను మోహరించేందుకు అయిన ఖర్చు దీనికి అదనమని పేర్కొంది. ఇరాన్‌పై ఫిబ్రవరి 28న యుద్ధం మొదలు పెట్టిన అమెరికా.. గగనతల రక్షణ వ్యవస్థలు, టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులు సహా వంద లాది అత్యాధునిక ఆయుధాలను ఉపయో గిస్తోంది. ఈ క్రమంలో ఆయుధాల విని యోగంపై ఇటీవల ఓ అంచనాల నివేదిక అమెరికా చట్టసభ ముందుకు వచ్చింది. ఏయే ఆయుధ సామగ్రిని ఎంత మొత్తంలో వినియోగించిందనే వివరాలు బయటకు తెలియనప్పటికీ.. తొలి రెండు రోజుల్లోనే ఉపయోగించిన ఆయుధ సామగ్రి విలువ రూ. 5.6 బిలియన్ డాలర్లు ఉంటుం దని కొందరు అధికారులు అంచనా వేశారు. మరోవైపు, పశ్చిమాసియాలో సైనిక ఆపరేషన్లను పర్యవేక్షించే అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకారం.. ఇప్పటివరకు 5వేల లక్ష్యాలపై దాడులు చేసినట్లు తెలుస్తోంది.

నాటి టెహ్రాన్ సీక్రెట్ రైడ్‌తో.. నేటి యుద్ధానికి బీజం..! ఇలా ఖరీదైన ఆయు ధాలను భారీ సంఖ్యలో వినియోగించడంపై కొందరు చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి వాదనను వైట్‌హౌస్ వర్గాలు తోసిపుచ్చాయి. అధ్యక్షుడు నిర్ణయాలను అమలుచేసేందుకు రక్షణశాఖ సిద్ధంగా ఉందని పెంటగాన్ చీఫ్ అధికార ప్రతినిధి తెలిపారు.

మరోవైపు, ఇరాన్‌లో దాడులను కొనసాగిం చేందుకు అవసరమైన అనుబంధ బడ్జెట్‌ను కాంగ్రెస్‌కు పంపించే యోచనలో ట్రంప్ యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ బడ్జెట్ ప్రతిపాదనపై డెమొక్రాట్‌ల నుంచి వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# యుద్ధం నుంచి బయటపడదాం



వాషింగ్టన్: ఇరాన్‌పై యుద్ధం నుంచి బయటపడటంపై అమెరికా మల్లగుల్లాలు పడుతోందా..? ఏదో ఒక కారణంతో దానిని త్వరగా ముగించాలని చూస్తోందా..? అమెరికాలో ప్రజల మద్దతు కోల్పోవడం, ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల నుంచి బయటపడటానికి ప్రయత్నిస్తోందా.! సోమ, మంగళవారాల్లో చోటుచేసుకున్న పరిణామాలను చూస్తే అలాగే అనిపిస్తోంది. అధ్యక్షుడు ట్రంప్.. యుద్ధాన్ని ముగించబోతున్నామని ప్రకటించడం.. యుద్ధాన్ని ముగించాలని ఆయనకు సలహాదారులు సూచించారని వచ్చిన నివేదిక ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. మరో వైపు యుద్ధం విషయంలో ట్రంప్‌నకు, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు మధ్య విభేదాలు తలెత్తాయని వచ్చిన వార్తలూ దీనికి ఊతమిస్తున్నాయి.

**అసలేం జరిగింది?** : యుద్ధం నుంచి ఎలాగోలా వైదొలగాలని సలహాదారులు ట్రంప్‌నకు సూచించారని ఓ నివేదికను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఓ కథనాన్ని ప్రచురించింది. అమెరికాలో జరగ నున్న ఎన్నికల దృష్ట్యా ప్రజల మద్దతును నిలబెట్టు కునేందుకు ఇది ఎంతో అవసరమని ఆ నివేదిక సారాంశం. లేదంటే ప్రజా మద్దతు కోల్పోతామని సలహాదారులు హెచ్చరించారట. అయితే నివేదికపై సలహాదారుల పేర్లు లేవు.

ఇరాన్ అణు వ్యవస్థలను నాశనం చేయాలన్న అమెరికా లక్ష్యం నెరవేరిందని.. ఆ దేశంపై యుద్ధంలో తాము అనుకున్న వాటి కంటే ఎక్కువ లక్ష్యాలనే సాధించామని సలహాదారులు పేర్కొన్నారు. ఇప్పుడు యుద్ధం నుంచి వైదొలగినా ఎటువంటి నష్టం లేదని అభిప్రాయపడ్డారు. ప్రపంచ దేశాలపై సుంకాలు, సుదీర్ఘ యుద్ధాలవల్ల సొంత ప్రజల నుంచే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉన్నందువల్ల యుద్ధం నుంచి వైదొలగితేనే మంచిదని ట్రంప్‌నకు సూచించారు.

# యుద్ధం ఎఫెక్ట్..
## చార్టర్డ్ విమానాలకు ఫుల్ గిరాకీ



ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఆ ప్రాంతం నుంచి రాకపోకలు సాగించే విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ పరిణామాలతో మన దేశంలో చార్టర్డ్ విమానాలకు గిరాకీ విపరీతంగా పెరిగింది. దీంతో ఈ విమానాల ధరలకూ రెక్కలొచ్చాయని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. విమాన సర్వీసులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో పశ్చిమాసియాదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులు స్వదేశానికి వచ్చేందుకు ప్రైవేట్ జెట్లను బుక్ చేసుకుంటున్నారు. దీంతో సాధారణ రోజులతో పోలిస్తే ప్రస్తుతం వీటికి డిమాండ్ 50శాతం పెరిగిందని క్లౌడ్ రన్నర్ ఏవియేషన్ సీఈఓ సంజీవ్ సేథీ తెలిపారు. ఫలితంగా ఈ విమానాల ధరలు కూడా పెరిగాయన్నారు. దుబాయ్ నుంచి భారత్‌కు ప్రైవేటు జెట్ ధర 70వేల డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెరిగిందని వెల్లడించారు. సాధారణంగా చార్టర్డ్ విమానాల కోసం తమకు నెలకు 5-7 ఎంక్వైరీలు వచ్చేవని, కానీ ఇప్పుడు గత వారం రోజుల్లో 70 మందికి పైగా తమను సంప్రదించినట్లు ఆటమ్ ఏవియేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తెలిపింది. మామూలు సమయాల్లో తమ కంపెనీలో 13 సీటర్ల ప్రైవేట్ జెట్ ధర 60వేల డాలర్లు ఉండగా.. ప్రస్తుతం లక్ష డాలర్లకు చేరిందని పేర్కొంది. కాగా.. చార్టర్డ్ విమానాల సర్వీసులను నడిపేందుకు ఆపరేటర్లు ఆయా ప్రభుత్వాల నుంచి కొన్ని ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇదిలాఉండగా.. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో విమాన సర్వీసులు నిలిచిపోవడంతో వేలాది మంది భారతీయులు ఆయా దేశాల్లో చిక్కుకుపోయారు. వారిని తరలించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఇండిగో, ఎయిరిండియా వంటి విమానయాన సంస్థలు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నాయి.

# డ్రోన్ల తయారీ సంస్థలో
## ట్రంప్ కుటుంబం పెట్టుబడులు




వాషింగ్టన్: ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుటుంబం ఆయుధ తయారీపై దృష్టిపెట్టింది. పవరస్ అనే ప్రముఖ డ్రోన్ తయారీ కంపెనీ)లో పెట్టుబడులు పెట్టింది. ట్రంప్ కుమారులు ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్ ఈ సంస్థలో ప్రధాన వాటా దారులుగా చేరారు. పవరస్ అనే డ్రోన్ తయారీ కంపెనీ ఇటీవల ఫ్లోరిడాలో గోల్ఫ్ కోర్సులను నిర్వహించే 'అరియాస్ గ్రీన్‌వే హోల్డింగ్స్' సంస్థలో విలీనం అయ్యింది. కొత్త సంస్థ పేరు కూడా పవరస్‌గా కొన సాగుతోంది. ఈ కంపెనీ ప్రమాదకరమైన వాతావరణా ల్లోనూ మిలి టరీ, పౌర అవసరాలకు ఉపయోగపడే డ్రోన్‌లను తయారు చేస్తోంది. ట్రంప్ జూనియర్ గతంలో 'అన్‌యూజువల్ మెషిన్స్' అనే డ్రోన్ తయారీ స్టార్టప్‌లో పెట్టుబడులు పెట్టారు. అమెరికా ఇరాన్‌తో యుద్ధాన్ని కొనసాగిస్తోన్న సమయంలో ట్రంప్ కుటుంబం డ్రోన్ తయారీ కంపెనీల్లో పెట్టుబడులు పెడుతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 15 ఏళ్లుగా పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్

గత 15 సంవత్సరాలు పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్ చెబుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు హరియాణాకు చెందిన ఓ మహిళ. ఇందుకోసం ఆమె ఏకంగా ఉపాధ్యాయురాలి ఉద్యోగానికి స్వస్తి పలికారు. తన ఇంటినే విద్యా మందిరంగా మార్చి ప్రతిరోజు సాయంత్రం వేళ ఉచితంగా 3 నుంచి 10వ తరగతి పిల్లలకు ట్యూషన్ చెబుతున్నారు. కురుక్షేత్రకు చెందిన మన్‌దీప్ అరోరా సంపన్న కుటుంబానికి చెందిన మహిళ. ఆమె దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేశారు. అయితే పేద విద్యార్థులకు చదువు చెప్పేందుకు ఆమె టీచర్ ఉద్యోగాన్ని వదిలేశారు. చాలా ఏళ్లు తాను పేద విద్యార్థులకు ఫ్లైఓవర్ కింద పాఠాలు చెప్పానని మన్‌దీప్ అరోరా తెలిపారు. అక్కడ స్థలం పరిమితంగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత తన సొంత ఇంట్లోనే ట్యూషన్‌ను ఆరంభించారు. ఇప్పటివరకు సుమారు 200 మంది పిల్లలకు ఆమె ఉచిత విద్యను అందించారు. ట్యూషన్ విషయంలో అరోరాకు బీఈడీ పూర్తి చేసిన శ్రుతి అండగా నిలుస్తున్నారు.

# 10 లక్షలకు పైగా అభ్యంతరాలను పరిష్కరించాం

- సుప్రీంకు తెలిపిన కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్
- జ్యుడీషియల్ అధికారులకు మరింత తోడ్పాటు ఇవ్వాలి
- బెంగాల్ సర్కార్, ఇసిలను కోరిన అత్యున్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సందర్భంగా జ్యుడీషియల్ అధికారులకు అవసరమైన అన్ని రకాల మద్దతును, తోడ్పాటును అందించాల్సిందిగా బెంగాల్ ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కోరింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో నియమించబడిన జ్యుడీషియల్ అధికారులు ఇప్పటివరకు 10.16లక్షల అభ్యంతరాలు, ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించిన వారి క్లెయిమ్‌లను పరిష్కరించారని కోర్టుకు తెలిపారు. ఈ మేరకు కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్ సుప్రీం కోర్టుకు రాతపూర్వకంగా తెలియచేశారు. బెంగాల్‌కు చెందిన 500మందికి పైగా జ్యుడీషియల్ అధికారులు ఓటర్ల నమోదు అధికారులు (ఇఆర్ఓ), సహాయ ఇఆర్ఓలుగా పనిచేస్తున్నారు. వీరంతా రాత్రీ పగలు కూడా పనిచేస్తున్నారు. వారి సెలవులు కూడా రద్దు చేస్తున్నారు. చివరకు ఆదివారాలు కూడా చేయాల్సి వస్తోందని తెలియజేశారు. పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా, జార్ఖండ్‌ల నుండి కూడా 200మంది జ్యుడీషియల్ అధికారులను రప్పించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిశీలన, పరిష్కారానికి మరింతగా సాయపడాల్సిందిగా కూడా కోర్టు, ఇసిని కోరింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆధునీకరించిన ఓటర్ల జాబితాలను అందజేయాలని తెలిపింది.

# నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమానికి శ్రీకారం

## – పెందుర్తి మండలం సరిపల్లిలో చెరువు అభివృద్ధి పనులకు అంకురార్పణ

## – పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు





**విశాఖపట్టణం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** “నీరు.. ప్రగతి.. జల హారతి” నినాదంతో సాగునీటి సంఘాల బలోపేతం, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత” కార్యక్రమాన్ని పెందుర్తి నియోజకవర్గం సరిపల్లి గ్రామంలో సోమవారం శ్రీకారం చుట్టారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ సంప్రదాయ పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సరిపల్లి గ్రామంలోని పిన చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సాగునీటి సంఘం సభ్యులు, స్థానిక రైతులతో మాట్లాడి పంటల సాగు, నీటి అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు కోసం శాస్త్రీయ విధానాలతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. జిల్లాలో సుమారు 125 చెరువుల్లో నీటి నిల్వలు మెరుగ్గా ఉన్నాయన్నారు. వర్షాకాలనికి ముందు నీటి మట్టం కనీసం 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్లకు తగ్గకుండా ఉండేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. చెరువుల వద్ద జంగిల్ క్లియరెన్స్, బండ్ బలోపేతం, డీసిల్టింగ్ వంటి పనుల ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతామని వివరించారు. సరిపల్లి చెరువు వీఎంఆర్డీఏ పరిధిలో ఉన్నందున చెరువు సుందరీకరణతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, గ్రామస్థులు తమ సూచనలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రథమంగా సరిపల్లి వచ్చానని, ఈ ఊరు ఎప్పటికీ నాకు గుర్తుండిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని చేపట్టిన ఈ జలధార కార్యక్రమాన్ని అందరూ సమష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**జలవనరుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి... : ఎమ్మెల్యే**


అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశంలో జలవనరుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొదటి ఐదు రోజులు సర్వే చేసి, తరువాత 80 రోజుల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. పెందుర్తి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్నందున, చెరువుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. అలాగే సరిపల్లి గ్రామ రైతులు రైల్వే ట్రాక్ అవతల ఉన్న సుమారు 250 ఎకరాల సాగుభూములకు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేయగా, అండర్ బ్రిడ్జి ఏర్పాటు కోసం అనకాపల్లి ఎంపీతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకువస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాసరావు, డ్వామా పీడీ నిర్మలా దేవి, ఇరిగేషన్ ఎస్.ఈ. అప్పలనాయుడు, ఎంపీడీవో అప్పలరాజు, తహశీల్దార్ వెంకట అప్పారావు, ఇరిగేషన్ జేఈ మాలతి, ఎంపీపీ మాలతి నగేష్, పీఏసీఎస్ చైర్మన్ సింహాచలం, స్థానిక ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జివిఎంసి “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” లో 95 వినతులు

## – జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి



**విశాఖపట్నం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 95 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం లో అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న“ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి



జివిఎంసికి సంబంధించి 95 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 10, ఈస్ట్ జోన్ కు 20, వెస్ట్ జోన్ కు 08, నార్త్ జోనుకు 22, సౌత్ జోన్ కు 07, పెందుర్తి జోన్ కు 04, అగనంపూడి జోన్ కు 01, గాజువాక జోన్ కు 10, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ౭ అకౌంట్సు విభాగమునకు 06, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 12, పట్టణ ప్రణాళిక విభాగమునకు 52, ఇంజినీరింగు విభాగమునకు 11, మొక్కల విభాగమునకు 01 కలిపి మొత్తంగా 95 ఫిర్యాదు వచ్చాయని తెలిపారు. ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు పి.నల్లన్నయ్య, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయ భారతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, సెక్రటరీ బి.వి.రమణ, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, ఆర్.ఎఫ్.ఒ కృపావరం, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసీపీ లు, ఏసీపీ లు, యుసిడి పి.ఒ పి.ప్రసన్న వాణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటబుల్ పెన్ ఇనిషియేటివ్ పోస్టర్ ను ఆవిష్కరించిన జీవీఎంసీ అదనపు కమిషనర్లు




**విశాఖపట్నం, ఏప్రిల్ 06 (నేటి మనదేశమ్) :**నగర పరిధిలో ప్లాస్టిక్ పెన్ను ల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన ప్లాంటబుల్ పెన్ను ల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడగలుతామని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి నల్లనయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన చేంజ్ స్పియర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాంటబుల్ పెన్ ఇనిషియేటివ్ పోస్టర్ ను జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి ,ఎస్ ఎస్ వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ పెన్నుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి అనుకూలమైన ప్లాస్టిక్ ప్లాంటబుల్ పెన్నుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న చేంజ్ స్పియర్ ఫౌండేషన్ వారి కృషి అభినందనీయమని, చేంజ్ స్పియర్ ఫౌండేషన్ మొదటి దశగా లక్ష ప్లాంటబుల్ పెన్నులను విద్యార్థులకు అందించే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ఇటువంటి ప్లాస్టిక్ రహిత వస్తువుల వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఈతలపాక మంగ వేణి, పవన్ చంద్ర, ఎన్జీవో సలహాదారులు విశాఖపట్నం ఫోర్ ట్రస్ట్ కార్య నిర్వాహక ఇంజనీరు ఎం దేవిశ్వరరావు, ఇతర టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంతో ఉత్తరాంధ్ర త్రాగు సాగు నీరు శాశ్వత పరిష్కారం

## – 30 రూపాయలు ఖర్చు చేయని జగన్ మూడు రాజధానులు నాటకం

## – బి.జె.పి జాతీయ కౌన్సిల్ సభ్యుడు సోము వీర్రాజు



**భీమునిపట్నం ఏప్రిల్ 06 నేటి మదేశమ్ :** పోలవరం పూర్తి తో ఉత్తరాంధ్ర కు త్రాగు సాగు నీరు శాశ్వత పరిష్కారం జరుగుతుందని బి.జ.పి జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు చెప్పారు. బీజేపీ వ్యవస్థాపక దినం పురస్కరించు కొని భీమిలి పార్టీ ఇంచార్జి జేరు కైలాస రెడ్డి ఆధ్వర్యంలో తగరపువలస బొగ్గు రోడ్లో నియోజకవర్గ బి.జేపీ కార్యా లయం సోము వీర్రాజు ప్రారం భించారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక తో శరవేగంగా అభివృధి జరుగు తోందని వివరించారు. పోలవరం ప్రాజెక్టు కు అవసరమైన నిధులు కేంద్రం అందించి ఉత్తరాంధ్ర సస్య శ్యామలంగా మారుతుందన్నారు. రాజధానికి 30 రూపాయలు మంజూరు చేయని జగన్ మూడు రాజధానులు నాటకం ఆడుతున్నారు అన్నారు. 56 వేలు కోట్లతో రాజధాని. దేశంలో ఎక్కడ లేని విధంగా నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. మోదీ ఆంధ్రా అభివృధి విషయంలో అవసరమైన నిధులు అందించి రాష్ట్రం అభివృధి విషయంలో కృషిచేస్తున్నారని చెప్పారు .విశాఖపట్నానికి 5లక్షల కోట్లు ప్రాజెక్ట్స్ అందించి అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రాయలసీమను పారిశ్రామిక అబ్ గా చేస్తున్నారని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరించి లాభాలుబాటలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వం గా చెప్పారు. సోమువీరాజుకు ఘనస్వాగతం : బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సోము వీర్రాజు కు జేరు కైలాష్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆనందపురం నుంచి వీర్రాజు నీ బారీ మోటార్ సైకిల్ ర్యాలీ తో స్వాగతం పలికారు. టాప్ లేని జీపులో అయిన 6 కిలో మీటర్స్ ర్యాలీలో పాల్గొన్నారు. అడుగు అడుగున బీజేపీ అభిమానులు నీరాజనాలు పలికారు. యువత బారీగా హాజరై పార్టీ జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. జీరు కైలాష్ రెడ్డి నాయకత్వంలో మహిళలు యువత ర్యాలీలో భారీగా పాల్గొన్నారు.

ర్యాలీలో పరుశురాంరాజు. నారాయణరావు. ఉప్పాడ అప్పారావు ప్రసాద్ పట్నాయక్ కోడూరి సంజీవరావు. రాము పాల్గొన్నారు.వై సీ పి నాయకుడు నీ సురేశ్ రెడ్డి బీజేపీ లో చేరారు. సోము వీర్రాజు పార్టీ కండువా కప్పి సురేష్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జెన్ సేన నీలపు శంకర రెడ్డి ధోని నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాలమ్మ ఆలయ ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభం

## చేనేత సంఘాలు మజ్జిగ పంపిణీ




**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 06 :** చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద చేనేత సంఘాలు ఆధ్వర్యంలో ప్రజలకు సేవగా చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ చలివేంద్రంలో చేనేత సంఘాలు పద్మశాలి, దేవాంగ, పట్టుశాలి, కర్ణ భక్తుల, కరికల భక్తుల సంఘాల సభ్యులు పీఎం పాలెం శ్రీ పద్మ మార్కండేయ సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్ దొడ్డి వెంకటేశ్వరరావు, మడిచర్ల దుర్గాప్రసాద్, గంగాభవాని కుటుంబం సహాయ సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు చల్లని మజ్జిగను పంపిణీ చేసి, ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొప్పల నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ సభ్యులకు, అలాగే దొడ్డి వెంకటేశ్వరరావు–రమాదేవి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైస్ ప్రెసిడెంట్ దొడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పీఎం పాలెం శ్రీ పద్మ మార్కండేయ సేవా సంఘంతో పాటు ఇతర సంఘాలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం విజయవంతంగా కొనసాగాలని, అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి, దేవాంగ, పట్టు శాలి, కర్ణ భక్తుల, కరికాల భక్తుల సంఘాల ప్రతినిధులు, శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధ్యతగా పని చేస్తూ..

# మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలి

## 23 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్





**విశాఖపట్నం ఏప్రిల్ 06 నేటి మదేశమ్ :** బాధ్యతగా పని చేస్తూ.. మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలని కారుణ్య కోటా కింద నియమితులైన అభ్యర్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అన్నారు. పనితీరులో నిబద్ధత కనబరచాలన్నారు. జాబ్ చార్ట్ పై అవగాహన పెంచుకోవాలని, క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో పని చేస్తూ చనిపోయిన సిబ్బంది తాలూక కుటుంబ సభ్యులు (భార్య/వారి పిల్లలకు) 23 మందికి కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం సాయంత్రం వీసీ హాలులో నియామక పత్రాలు అందజేశారు. వారిలో డిగ్రీ పాస్ అయిన ఎనిమిది మందికి సచివాలయంలో, ఏడుగురికి కలెక్టరేట్ లో, ఒక్కరికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో, మిగిలిన ఏడుగురికి వివిధ ప్రభుత్వ శాఖలలో కారుణ్య నియామకాల ద్వారా అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం. బి. అప్పలనాయుడు, కలెక్టరేట్ ఇన్చార్జి ఏవో ఆనంద్ కుమార్, ఆర్టీసీ పీవో తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్, కలెక్టరేట్ ఎ.సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com